నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సూర్యాపేట

ఆదివారం 12 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 12, 2023 | SURYAPET | పేజీలు : 8 PAGES

# వారిది పదవుల కొట్లాట
# మాది సంక్షేమ కాంక్ష



పెన్‌పహాడ్ మండలం అనంతారం గ్రామంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రచారానికి పెద్ద ఎత్తున హాజరైన జనం

అనంతారంలో మాట్లాడుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

3లో..

**బీఆర్‌ఎస్‌తోనే మరింత అభివృద్ధి**

**తొమ్మిదిన్నరేండ్లలో మారిన గ్రామాలు, పట్టణాల రూపురేఖలు**

**కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆకలిచావులు, ఆత్మహత్యలు**

**హామీలన్నీ అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే**

**బీఆర్‌ఎస్ సూర్యాపేట అభ్యర్థి, మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి**

**పెన్‌పహాడ్ మండలంలో ఎన్నికల ప్రచారం**

తెలంగాణ ప్రాంతం వెనుకబడిపోవడానికి సమైక్య పాలకులే కారణమని, కాంగ్రెస్, బీజేపీకి ఓటేస్తే నాటి పరిస్థితులే తలెత్తుతాయని బీఆర్‌ఎస్ సూర్యాపేట అభ్యర్థి, మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. పదవుల కోసం కొట్లాటే కాంగ్రెస్, బీజేపీకి ఓటేస్తారో.. అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడే బీఆర్‌ఎస్‌కు ఓటేస్తారో ప్రజలు తేల్చుకోవాలని కోరారు. పెన్‌పహాడ్ మండలం అనంతారం, అన్నారం, నారాయణగూడెం, నాగులపహాడ్ గ్రామాల్లో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలతోపాటు ఇవ్వనివెన్నో అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. మరింత అభివృద్ధి కోసం మరోసారి బీఆర్‌ఎస్‌కు పట్టం కట్టాలని కోరారు.

*– పెన్‌పహాడ్, నవంబర్ 11*

# 14న హాలియాలో
# సీఎం కేసీఆర్ సభ

**ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు విస్తృత ఏర్పాట్లు**



హాలియాలో సభాస్థలాన్ని పరిశీలిస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే నోముల భగత్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి

మధ్య పేజీల్లో..

**అనుముల సమీపంలో సభ**

**స్వచ్ఛందంగా తరలి వచ్చేందుకు జనం సన్నద్ధం**

**సాగర్ అభివృద్ధి సీఎం కేసీఆర్ తోనే సాధ్యమంటూ ప్రజల విశ్వాసం**

**ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే భగత్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి**

బీఆర్‌ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ఈ నెల 14న నాగార్జున సాగర్ నియోజకవర్గం హాలియాలో పర్యటించనున్నారు. మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు జరుగనున్న ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొననున్నారు. అందుకోసం ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. అనుముల సమీపంలో సభా స్థలంతోపాటు పార్కింగ్ ఇతర సౌకర్యాల కోసం విశాలమైన ప్రదేశాన్ని ఎంపిక చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు సభకు స్వచ్ఛందంగా తరలివచ్చే సంకేతాలు కనిపిస్తుండడంతో అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. శనివారం సభా స్థలాన్ని, పార్కింగ్ ప్రదేశాలను ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ఆప్కాబ్ మాజీ చైర్మన్ యడవెల్లి విజయేందర్‌రెడ్డి పరిశీలించారు. సభకు మరో రెండ్రోజులే ఉండడంతో ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని సూచించారు.

*– నల్లగొండ ప్రతినిధి, నవంబర్11 (నమస్తే తెలంగాణ)*

### కాంగ్రెస్ రాబందులను ప్రజలు
# నమ్మే స్థితిలో లేరు

2లో..

**కర్ణాటకలో ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోయిన కాంగ్రెస్**

**డీకే శివకుమార్ వ్యవసాయానికి 5 గంటల కరెంట్ చాలంటున్నారు**

**రైతులపై ఉత్తమ్‌కుమార్‌రెడ్డిది కపట ప్రేమ**

**కుట్రలతో గెలువాలని చూస్తే ప్రజలే బుద్ధి చెప్తారు**

**బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**



హుజూర్‌నగర్‌లో బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

**జిల్లా ఓటర్లు**
## 9,85,962

**తుది ఓటరు జాబితా విడుదల చేసిన ఎన్నికల సంఘం**

**అత్యధికంగా మహిళా ఓటర్లు 5,01,157 మంది**

**పురుష ఓట్లు 4,84,747 మంది**

**తుంగతుర్తి నియోజకవర్గంలోనే ఎక్కువ మంది ఓటర్లు**

**కొత్తగా 22,185 మందికి ఓటు హక్కు**

## మీ బిడ్డగా వస్తున్నా..మరోసారి ఆశీర్వదించండి



చిలుకూరు మండలం ఆచార్యులగూడెంలో కల్లం వద్ద ధాన్యాన్ని బస్తాలో నింపి ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ కోదాడ అభ్యర్థి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

**బీఆర్‌ఎస్‌తోనే మరిన్ని సంక్షేమ పథకాలు**

**కాంగ్రెస్‌లో వారి పదవులకే గ్యారెంటీ లేదు**

**పొలిటికల్ టూరిస్టులతో కోదాడకు ఒరిగేదేమీ లేదు**

**రైతు రాజ్యం తెచ్చింది ముఖ్యమంత్రి కేసీఆరే**

**ఎన్నికల ప్రచారంలో బీఆర్‌ఎస్ కోదాడ అభ్యర్థి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్**

6లో..